క్లుప్తంగా

గార పీహెచ్‌సీలో నారాయణ సేవ


ఆహార పొట్లాలు అందజేస్తున్న భక్తులు

గార: మండల కేంద్రంలోని గార పీహెచ్‌సీలో సత్యసాయి భక్తులు గురువారం నారాయణ సేవ నిర్వహించారు. బోరవానిపేట భజన మండలి కన్వీనర్ నరసింహ రౌలే ఆధ్వర్యంలో సేవాదళ్ సభ్యులు పాల్గొని ఆస్పత్రికి వచ్చిన 59 మందికి ఆహారం అందజేశారు.

ఫరీదుపేటలో వైద్య శిబిరం

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో 104 వాహనం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి గంగా ప్రియదర్శిని పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు నెలవారి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఏఎన్ఎం రజియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ కేంద్రానికి వితరణ


ఏరోఫిట్‌ను సైకిల్‌ను అందజేస్తున్న సాంబమూర్తి

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం పాతబస్టాండ్ వద్ద నిర్వహిస్తున్న ఫిజియోథెరపి కేంద్రానికి రూ.13,500 విలువైన ఏరోఫిట్ సైకిల్‌ను గురువారం సింహాద్రి సాంబమూర్తి బహూకరించారు. కాళ్లనొప్పులతో బాధపడే వారికి ఈ సైకిల్ ఉపయోగపడుతుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కోరాడ లక్ష్మణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిత్యుని కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అరసవల్లి: ప్రత్యక్షదైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామి కల్యాణోత్సవం ఆశ్వీయుజ బహుళ ఏకాదశి సందర్భంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, సాందీప్ శర్మ, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు ఉచిత న్యాయసేవలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: అసంఘటిత కార్మికులకు ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవాసదన్‌లో అసంఘటిత కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. అసంఘటిత కార్మికులంతా ఈ శ్రమ్‌పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని పొందాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శైలేషకుమార్, ఎంపీఆర్ లా కాలేజ్ ప్రిన్సిపాల్ మోషే తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ ప్రారంభం


ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ పంచాయతీ ముద్దాడపేట వద్ద నాగావళి నదిలో ఇసుక రీచ్‌ను గురువారం ఎంపీపీ మొదలవలస చిరంజీవి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా ఇసుక సరఫరా చేస్తుందన్నారు. స్థానిక అవసరాలకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రీచ్ వల్ల ఎచ్చెర నియోజకవర్గానికి ప్రయోజనం ఉంటుందన్నారు. సర్పంచ్ నేతింటి యమున, గణులశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ధన్వంతరీ జయంత్యుత్సవం

శ్రీకాకుళం రూరల్: జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శుక్రవారం సింగుపురం లోని ఆయుర్వేద ఆసుపత్రిలో ధన్వంతరీ జయంతి నిర్వహించనున్నట్లు ఆయుర్వేద వైద్యురాలు పి.మహతి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

గురుస్వాములకు సన్మానం



శ్రీకాకుళం కల్చరల్: పెదపాడులో జగదీష్ గురుస్వామి సన్నిధానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల స్వామి, వినయ్‌స్వామి, సతీష్‌స్వాముల జన్మదినం సందర్భంగా గురుస్వాములకు సన్మానం చేశారు. అనంతరం భజనలు నిర్వహించారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


జి.సిగడాంలో పల్లె నిద్ర చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జి.సిగడాం గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. 2024లో జగనన్నను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల సాద్వీమణి, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి బలరాం, సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, నాయకులు సాయిరాం, అప్పలసూరి, డకర సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, గత తెలుగు దేశం ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాలు గమనించాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. చిలకపాలెం గ్రామ సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలినిరెడ్డి, ఎంపీడీఓ రమాదేవి, ఈఓపీఆర్డీ కె.ఈశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, అంబటి రాంబాబు, డొంక వెంకటరమణ, చిలక సన్యాసప్పడు పాల్గొన్నారు.

జే.ఆర్.పురంలో..

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని జే.ఆర్.పురం-1 పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. సాయికుమార్ బ్రాహ్మణ వీధిలో పల్లెనిద్ర చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీడీఓ రమణమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, మండల నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, ఇ.తిరుపతిరాజు, ఎన్.శ్రీనివాసరావు, టెకి బ్రహ్మాజీ, పిన్నింటి సత్యంనాయుడు, కంది నాని, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జి.సిగడాంలో..

జి.సిగడాం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ అన్నారు. జి.సిగడాం సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎంపీడీఓ నిశ్చెల, నోడల్ అధికారి శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, ఎస్సీ సెల్ కన్వీనర్ మామిడి బలరాం, సర్పంచ్‌లు ముద్దాడ గౌరీ, డకర సురేష్ కుమార్, నాయన సింహాచలం, పిన్నింటి రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గార: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్ సిద్ధాంతమని గార ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. గురువారం మండల కేంద్రం గార సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ఎంపీడీవో సంజీవ రమణయ్య, పి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ రమణమూర్తి, అరవల రామకృష్ణ, శిమ్మ ధర్మరాజు, బి.ఎర్రన్న, తమ్మిన అప్పలరాజు, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: సంక్షేమం, అభివృద్ధి కింద సింగుపురం గ్రామానికి రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. సింగుపురంలోని సచివాలయం-1లో సర్పంచ్ గుండ ఆదిత్యనాయుడు, కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనువాసరావు, మండల పార్టీ నాయకులు చిట్టి జనార్దనరావు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్పదివ్య, పార్టీ నాయకులు చిట్టి రవికుమార్, పీఏసీఎస్ గుండ కృష్ణ, గుండ మోహన్, బగ్గు అప్పారావు, నక్క శంకర్, బాణ నర్సింగరావు, పొన్నాన కూర్మారావు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు బాగుపడాలంటే రాష్ట్రానికి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు ఎం.వి.పద్మావతి అన్నారు. నగరంలోని శాంతినగర్‌కాలనీ, బావాజీనగర్ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌదరి సతీష్, పాలకొండ అప్పారావు, సాధు వైకుంఠరావు, ఎంపి రఫీ, ఎండ రమేష్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


రణస్థలం: జే.ఆర్.పురం-1లో సంక్షేమ పథకాల వివరాలను ప్రదర్శిస్తున్న అధికారులు, నాయకులు


ఎచ్చెర్ల క్యాంపస్: మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి


శ్రీకాకుళం రూరల్: సింగుపురంలో సంక్షేమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు


జి.సిగడాం: మాట్లాడుతున్న మీసాల వెంకటరమణ


గార: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రఘురామ్


శ్రీకాకుళం పీఎన్ కాలనీ: కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యుత్‌శాఖ సిబ్బంది తీరుపై ఆగ్రహం


మాట్లాడుతున్న ఎంపీపీ పిన్నింటి రజిని

రణస్థలం: మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పిన్నింటి రజిని అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తొలుత విద్యుత్ శాఖపై ఏఈ శ్రీనివాసరావు మాట్లాడారు. దీనిపై వైస్ ఎంపీపీ రాయపురెడ్డి కలుగజేసుకుని.. గృహాలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ లైన్లు వేసేందుకు అంచనా విలువల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జే.ఆర్.పురం పంచాయతీలోని సీతంపేటలో విద్యుత్ లైన్ వేసేందుకు అంచనా విలువ రూ.4.90 లక్షలు ఆన్‌లైన్ రూపంలో వేసి నివేదిక తనకు ఇచ్చారని ధ్రువీకరణపత్రం చూపించారు. అదే లైన్‌కు మరో వ్యక్తి ఆశ్రయించగా నగదు రూపంలో రూ.3.30 లక్షలకు ఎలా వేశారని ఏఈని ప్రశ్నించారు. దీనిపై మండల ప్రత్యేక ఆహ్వానితుడు పిన్నింటి సాయికుమార్ కల్పించుకుని.. మరోసారి ఇలా జరగకుండా చూడాలని ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో విద్యుత్ లైన్లు వేగంగా వేయాలని సభ్యులు కోరారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. పలు శాఖల అధికారులు సభకు గైర్హాజరు కావడంపై ఎంపీడీఓకు నోటీలు అందిస్తామని ఎంపీపీ అన్నారు. 2023-24 సవరణ, 2024-25 అంచనా బడ్జెట్‌ను ఎంపీడీఓ ప్రవేశపెట్టగా సభ్యులంతా ఆమోదం తెలిపారు. మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో గురువారం రాజా రామ్మోహన్ రాయ్ నేషనల్ ఏజెన్సీ సౌజన్యంతో 'ఐఎస్‌బీఎన్' పుస్తకాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఈ ఏడాది మార్చి 2, 3 తేదీలలో 'నూతన విద్యా విధానం 2020' అనే అంశంపై జాతీయ సదస్సు జరిగిందని..అందులో పాల్గొన్న వక్తల అభిప్రాయాలను ఐఎస్‌బిఎన్ 9789358134780 అనే కోడ్ నెంబర్ ఇచ్చి పుస్తక రూపంలో ప్రచురించినట్లు తెలిపారు. సంపాదకునిగా పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ కణితి శ్రీరాములు, కె.మౌనిక వ్యవహరించారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర్ నారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, చిన్నారావు, పద్మావతి, జ్యోతిలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ జాతర విజయవంతం చేయాలి


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 19న ఎచ్చెర్లలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ జాతర విజయవంతం చేయాలని సామాజిక న్యాయ పోరాట సమతి రాష్ట్ర అధ్యక్షుడు కల్లేపల్లి రామ్‌గోపాల్ అన్నారు. ఎస్ఎంపురంలో గురువారం కరపత్రాలు ఆవిష్కరించి, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో అంబేడ్కర్ ఆశయాలు ప్రచారానికి పీఠం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కు పరిరక్షణ లక్ష్యమన్నారు. అంబేడ్కర్ జాతరకు పలువురు మేధావులు, ఉద్యమ నాయకులు హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య, సమాజిక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

మంత్రి చొరవతో నిధులు మంజూరు


మంత్రి ధర్మానకు వినతిపత్రం అందజేస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: సింగుపురం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న నర్సింగ్ కళాశాలకు ప్రహరీ నిమిత్తం రూ.1.60 లక్షలు రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో మంజూరయ్యాయి. అంతకుముందు నర్సింగ్ కళాశాల సిబ్బంది పెదపాడులోని ధర్మాన క్యాంపు కార్యాలయంలో గురువారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబుతో మంత్రి మాట్లాడి నర్సింగ్ కళాశాలకు అవసరమైన నిధులు మంజూరు చేయించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం, రిమ్స్ సిబ్బంది ఉన్నారు.

రూ.9 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం పంచాయతీ లావేటిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.9 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సమయంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ దృష్టికి సమస్య తెసుకువెళ్లగా ఆయన స్పందించి నిధులు మంజూరు చేశారు.

ఎచ్చెర్ల పీహెచ్‌సీ రెండో వైద్యాధికారిగా ఉషశ్రీ



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో వైద్యాధికారిగా మాడుగుల ఉషశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వుల మేరకు బాధ్యతలు చేపట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానన్నారు.

సేవలకు ప్రశంసలు


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సెబ్ సీఐ అనిల్‌కుమార్

శ్రీకాకుళం క్రైమ్ : ఇటీవల గంజాయి, ఇసుక, నాటుసారా, మద్యం వంటి కేసుల్లో ప్రాపర్టీని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సెబ్ సీఐ రాజులనాయుడు, ఎస్ఐలు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, కానిస్టేబుళ్లు రామారావు, జగదీష్‌లకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.ఆర్.రాధిక సెబ్ అదనపు ఎస్పీ విజయ నాగమణికంత సమక్షంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో పనిచేసి సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలన్నారు.

రోడ్డు పనులు పరిశీలన


రోడ్డు కొలతలు పరిశీలిస్తున్న పీఆర్ జేఈ సూర్యచంద్రరావు

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారి నుంచి మండల పరిషత్ కాంప్లెక్స్ వరకు, తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్మించిన అంతర్గత రోడ్డులను మండల పీఆర్ విభాగం జేఈ సూర్య చంద్రరావు గురువారం పరిశీలించారు. రూ. 20 లక్షలు, అంతర్గత రోడ్డు రూ.3 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించారు. నిబంధనల మేరకు బిల్లులు చెల్లించనున్నట్లు జేఈ తెలిపారు.

వైభవంగా శోభాయాత్ర


శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో గురువారం నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. రామతీర్థాలు నుంచి తీసుకొచ్చిన సీతారామచంద్రమూర్తుల ఉత్సవమూర్తులకు కల్యాణం జరిపించారు. శ్రీరాముని తరపున వెయ్యిమంది, సీతమ్మ తరపున వెయ్యి మంది దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అయోధ్య రామాలయానికి చెందిన బంగారు పాదుకలను దర్శించుకున్నారు. అంతకుముందు నారాయణ తిరుమల నుంచి శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త జస్టిస్ గురుగుబెల్లి యతిరాజులు, ప్రధాన అర్చకులు జి.శ్రీనివాసులు, మాజీ జస్టిస్ పప్పల జగన్నాథం, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, దుప్పల వెంకటరావు, ఈఈ సుగుణాకరరావు, ఈఓ శ్యామలరావు, రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు క్రాంతిరుద్ర


క్రాంతిరుద్రను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటాచలం

శ్రీకాకుళం: చిన్నకాకానిలో ఇటీవల జరిగిన డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ (పురుషులు) టోర్నమెంట్‌లో శ్రీకాకుళం మెడికల్ కాలేజీ ప్రథమ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థి డి.క్రాంతిరుద్ర ప్రతిభ కనబరిచాడు. దీంతో ఈ నెల 13 నుంచి 18 వరకు కేరళలో జరిగే పోటీలకు వర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా గురువారం శ్రీకాకుళం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వెంకటాచలం క్రాంతిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కోటేశ్వరరావు, డాక్టర్ జయరాజ్, డాక్టర్ నర్సింహమూర్తి, డాక్టర్ బి.గౌరీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో గురువారం దిశ, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు భద్రతకు ప్రభుత్వ ప్రాధాన్యత నిస్తుందన్నారు. ప్రతి మహిళా దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎటువంటి సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. ఏఎస్సై కృష్ణ, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష దీపారాధన


దీపాలు వెలిగిస్తున్న భక్తులు

గార :

కళింగపట్నం పంచాయతీ నగరాలపేట గ్రామదేవత అసిరితల్లి దేవాలయ ఏడో వార్షికోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం లక్ష దీపరాధన నిర్వహించారు. వందలాది మహిళలు హాజరై దీపాలు వెలిగించారు.

రూ.40 వేల ఆర్థికసాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలస గ్రామానికి చెందిన అన్నెపు నరసింహులు కుటుంబ సభ్యుడు సుబ్బు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. చిగిలిపల్లి రామారావు, కుటుంబ సభ్యులు రూ.40 వేలు మందుల కోసం గురువారం అందజేశారు. వారికి సుబ్బు కృతజ్ఞతలు తెలియజేశాడు.

పశుదాణా కుంభకోణంపై విచారణ జరిపించాలి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.11కోట్ల మేర పశుదాణా కుంభకోణం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని దళిత బహుజన సంఘాల జేఏసీ నేత కంఠ వేణు డిమాండ్ చేశారు. నగరంలోని ఇలిసిపురంలో అంబేడ్కర్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ రైతులకు నిజంగా దాణా ఇస్తే వివరాలు వెల్లడించాలని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు పిట్ట చంద్రపతిరావు, చౌదరి లక్ష్మణరావు, యజ్జల గురుమూర్తి, డాక్టర్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రిగ్స్ పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో గ్రిగ్స్‌మీట్ క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. ఇప్పటికే శ్రీకాకుళం అర్బన్, గార పోటీలు ముగియగా, ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి ఎచ్చెర్ల మండలస్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు గురువారం కొయ్యాం జెడ్పీహెచ్‌స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. హెచ్ఎం కె.దయానందకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ పోటీలను డీఈఓ కె.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బల్లాడ హేమమాలిని, బల్లాడ జనార్దనరెడ్డి, జీరు రామారావు, జీరు అయ్యప్పరెడ్డి, జిల్లా పీడీ/పీఈటీ సంఘ అధ్యక్షుడు ఎం.వి.రమణ, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

ఫైర్ స్టేషన్‌కు కొత్త వాటర్‌ఇంజిన్


మల్టీపర్పస్ వాటర్ టెండరింగ్ ఇంజిన్

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కార్యాలయానికి కొత్త మల్టీపర్పస్ వాటర్ టెండరింగ్ ఇంజిన్ మంజూరైనట్లు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి జడ్డు మోహనరావు గురువారం తెలిపారు. మరో రెండు ఇంజిన్లు కొత్తూరు, ఇచ్ఛాపురం స్టేషన్లకు త్వరలోనే రానున్నాయని చెప్పారు. శ్రీకాకుళం స్టేషన్‌లోని వాటర్ టెండరింగ్ ఇంజిన్‌ను నరసన్నపేటకు తరలించినట్లు తెలిపారు. కొత్త ఇంజిన్ కెమికల్ పౌడర్‌తో కూడిన ఫోమింగ్ చేస్తూ వేగంగా మంటలు అదుపుచేస్తుందన్నారు.

కార్తీకమాస ఏర్పాట్లపై సమీక్ష

శ్రీకాకుళం కల్చరల్: రానున్న కార్తీకమాసానికి సంబంధించి ఉమారుద్ర కోటేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాట్లపై ఆలయ కమిటీ అధ్యక్షుడు సుంకరి కృష్ణ, ఈఓ వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షించారు. క్యూలైన్లు, బందోబస్తు, ప్రసాద వితరణ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల పరిధిలో ప్రయాణికుల సౌకర్యార్థం శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపోల మేనేజర్లు పి.మల్లికార్జున రాజు, కె.ఆర్.ఎస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 9959225608, 9959225609 నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు, సలహాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.